# మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

27-03-2025 గురువారం పేజీలు 4 www.manabalagam.com




## బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేమ్ ల నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణకు బిల్లు
- ఆన్ లైన్ గేమ్ ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి

*హైదరాబాద్, మార్చి 26 :* బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేమ్ ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి

మిగతా 3 లో





# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ వేములవాడ, సిరిసిల్లలో పర్యటన

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): బీసీ రిజర్వేషన్ ఫలాలు బి.సి. కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మలి తదితర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా పర్యటనకు విచ్చేసి, ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ మహాలక్ష్మి వీధిలోని దొమ్మరి వారు, న్యూ అర్బన్ కాలనీలోని పిచ్చ గూంట్ల వారు, సిరిసిల్ల మార్కెట్ యార్డ్ సనీయంలోని ఇందిరా నగర్ లోని పిచ్చ గూంట్ల వారు, గీతానగర్ సమీపంలోని దొమ్మరి వారితో సమావేశమయ్యారు. అంతకుముందు ఉదయం వేములవాడలో తమ్మల కులం బాధ్యులతో మాట్లాడారు.

మిగతా 2 లో

## చింతకుంట చెరువు కబ్జాకు రంగం సిద్ధం!

మట్టితో చెరువు నింపుతున్న వైనం

కళ్లున్నా చూడలేని అధికారులు



..3 లో

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



..3 లో

## శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధి హామీ కూలీలు

### రోజు కూలీ రూ.600 ఇవ్వాలి
### బీకేఎంయూ రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్



కరీంనగర్, మార్చి 26 (మన బలగం): ఉపాధి హామీ కూలీలు రోజు వారి పనికి సరైన కూలి రావడం లేదని, శ్రమ దోపిడీకి గురవుతున్నారని, రోజు వారి కూలి రూ.600 ఇవ్వాలని బీకేఎంయూ రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు చేతినిండా పని కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకువాలనే ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయం పులు పెంచాలని, జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు కొలుతలు పెట్టి పని చేయించడం ద్వారా పని ప్రదేశాల్లో భూములు గట్టి పడడం వల్ల రోజు వారి కూలి కేవలం వంద రూపాయలు పడుతున్నాయని, దీంతో కూలీలు శ్రమ దోపిడీకి గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు నిబంధన లేకుండా ప్రతి రోజూ కూలి రూ.600 చెల్లించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పని ప్రదేశం కిలో మీటర్ దూరం దాటితే రవాణా సౌకర్యం కల్పించాలని, పార, గడ్డ పార పదును వేయడానికి డబ్బులు చెల్లించాలని, 200 రోజులు పని కల్పించాలని, ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పని గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య, మల్లేశం, రజిత, కవిత, రాజేశ్వరి, విజయ, కనుకవ్వ, లక్ష్మి, శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని మోడల్ స్కూల్ పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, 100, 1098, 1930 హెల్ప్‌లైన్ నెంబర్లను, పోక్సో, చట్టం గురించి, స్వీయ రక్షణ గురించి మహిళా సాధి కారత కోఆర్డినేటర్ రోజా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత మొబైల్స్ ఎక్కువ వాడడం వల్ల వివిధ రకాలైన సైబర్ వలలో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున మొబైల్‌కు దూరంగా ఉండాలని సూచించారు. వివిధ రకాల వ్యసనాలకు గురికావడం వలన మానసిక ఒత్తిడి లను ఎదుర్కొంటున్నారని, అలా కాకుండా విద్యార్థులు స్వీయ క్రమ శిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతతో మెలగాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఉన్నత స్థాయి చదువులు అభ్యసించా లని, ఉన్నతంగా ఉండాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, సరిత, ప్రతాప్ కుమార్, రవి, రామస్వామి మరియు జనరల్ స్పెషలిస్ట్ దేవిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



**తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలి**

తమ్మల కులం వారితో బీసీ కమిషన్ బాధ్యులు మాట్లాడారు. తమ్మల కులానికి శూద్ర, నాన్ బ్రాహ్మణ్ పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వడంతో ఆలయాల్లో అర్చక, ఇతర ఉద్యోగాల్లో పొందడంలో ఇబ్బంది పడుతున్నామని కమిషన్ దృష్టికి తీసుకె ళ్లారు. తమకు తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

**దొమ్మరి కులం పేరు మార్చాలి**

కులం సర్టిఫికెట్లో తమ కులం పేరును గాడే వంశీ యులుగా మార్చాలని దొమ్మరి కులం బాధ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసి ల్లలోని వారి ఇండ్లు, ఆర్థిక, విద్యా స్థితిగతులను కమిషన్ చైర్మన్, సభ్యులు తిరిగి పరిశీలించారు. వారి ఉపాధి మార్గాలు, ఆదాయ స్థితి,విద్యా స్థితి పై ఆరా తీశారు. కులం పేరు దొమ్మరి ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గుర వుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడారు. దొమ్మరి కులం పేరు సమస్య పై అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు.

**విద్యా స్థితి వివరాలపై ఆరా..**

అనంతరం వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీ, సిరిసిల్ల ఇందిరానగర్ లోని పిచ్చగుంట్ల (వంశ రాజ్), పలువురు ఇండ్లలోకి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. వారు చేస్తున్న పని, ఎన్ని కుటుంబాలు ఎందరు ఉన్నారో ఆ రా తీశారు. నెలకు ఎంత ఆదాయం వస్తుంది? విద్యా స్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కులం పేరు పిచ్చగుంట్ల ఉండడంతో తాము సమాజంలో ఇబ్బం ది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడారు. బీసీ రిజ ర్వేషన్ ఫలాలు కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీ సీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే బిల్లుకు శాస నసభలో ఆమోదింపజేసిందని తెలిపారు. కులం పేరి ట ఇబ్బంది పడుతున్నవారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని పేర్కొన్నారు. పిల్లలను తప్పకుండా చది వించాలని, రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచిం చారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరిస్తామని తెలిపారు. బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించామని గుర్తు చేశారు. త్వర లో మిగతా జిల్లాల్లో పర్యటించి, ఆయా బీసీ కులాల స్థితిగతులను నేరుగా తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. అర్హులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని పిలుపు నిచ్చారు. బీసీ కులాల బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎద గాలని ఆకాంక్షించారు. తమ సమస్యలు పరిష్కరిం చాలని పలు కులాల ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ కు విన్నవించారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు పరిష్కరించేం దుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధా భాయ్, తహసీ ల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, మహేష్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాజన్నను దర్శించుకున్న చైర్మన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేము లవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చగా, ఈఓ వినోద్ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కులాల స్థితిగ తులు తెలుసుకునేందుకు పర్యటన అని బీసీ కులాల్లోని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మల కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమల గిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శిం చుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో, ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి, అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. తమ కులం పేరు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు. వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేం దుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మన్ పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల లోని పలు ప్రాంతాలో పర్యటిస్తామని వివరించారు. కార్యక్ర మంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేద్దాం

### సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ అధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ (రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర) సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి జావిద్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పదనీ, ఇచ్చిన మాటరును నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ 42 శాతం ప్రతిప్రా దించి ఆమోదం తెలిపిందని, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదంపై తెలిపిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్నా అభివృద్ధిని రాజ్యాంగ పరిరక్షణ పాదయా త్రలో ప్రతి గ్రామంలో వాడవాడలా తిరుగుతు రాజ్యాంగ పరిరక్షణ గుర్చి, ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి తెలియజేయాలన్నారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ కో ఆర్డినేటర్ వీర్నపల్లి ఇన్‌చార్జి లింగ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్, కరీంనగర్ గిరిజన విభాగం కోఆర్డినేటర్ గజాన్ లాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, డైరెక్టర్లు చంద్ర మౌళి, శ్రీనివాస్, మధన్ లాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవిందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు పని కృష్ణ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మబిక్షం జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి: సీపీఐ




కరీంనగర్, మార్చి 26 (మన బలగం): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు ధర్మబిక్షం జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ దున్నే వానికి భూమితో పాటు గీసే వాడికే చెట్టు నినాదం ఇచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు ధర్మబిక్షం అని తెలిపారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆనాడు కార్మికులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి గీతా పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాడి వారి హక్కులను సాధించిన గొప్ప నాయకుడని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శిగా నిలిచిన మహనీయుడు ధర్మ బిక్షం అని అన్నారు. హైదరాబాదులో రెడ్డి హాస్టల్ ప్రేరణతో సూర్యాపేట కేంద్రంగా తెలుగు భాష విద్య ప్రాథమిక అవసరాన్ని గుర్తించి చాలామంది విద్యారంగానికి ఆకర్షించే విధంగా సూర్యపేట కేంద్రంగా హాస్టల్ నెలకొల్పి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షం అని పేర్కొన్నారు. ధర్మబిక్షం ఆశయ సాధన కోసం నేటి యువత పోరాటాలకు సిద్ధం కావాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజుగౌడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు నాయకులు రామారావు వెంకటేశ్, హేమంత్, రాము, తురక సురేందర్ రెడ్డి, ఏం రాజు మహేష్, సందీప్, అజయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదితో కుప్ప కూలిన ఉపాధ్యాయురాలు

## గుండెపోటుతో మహిళా టీచర్ మృతి



మల్యాల, మార్చి 26 (మన బలగం): జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న అనురాధ లంచ్ విరామం అనంతరం కుర్చీలో కూర్చుని విద్యార్థులకు పాఠాలు చెబుతోంది. చెబుతూనే ఛాతిలో నొప్పి వస్తుందని ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆమెను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి సిపిఆర్ చేసిన ప్రాణాలు దక్కలేదు.

# 81 శాతం తగ్గిన నక్సల్స్ హింస

## 14 ఏళ్లలో గణనీయంగా తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 26: గడచిన 14 ఏళ్లలో దేశంలో నక్సల్ హింస 81 శాతం తగ్గిందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ బుధవారం రాజ్యసభకు తెలిపింది. 2010 నుండి 1,936 సంఘటనలతో గరిష్టస్థాయిలో ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రారు నేడు రాజ్యసభలో మాట్లాడుతూ.. 2024లో నక్సల్ వయెలెన్స్ సంఖ్య 374కి తగ్గిందని అన్నారు. పౌరులు, భద్రతా దళాలు మరణాల సంఖ్య 2010లో 1,005గా ఉంటే.. 2024కి 150కి తగ్గింది. అంటే 85 శాతం తగ్గుదల ఉంది అని ఆయన అన్నారు. కాగా, నక్సల్ హింస కేసులు 2023లో 485, 2022 : 413, 2021 : 361, 2020 : 470, 2010 : 501 నమోదయ్యాయి.

# బెట్టింగ్ యాప్, ఆన్ లైన్ గేమ్ ల నిషేధానికి సిట్

మొదటి పేజీ తరువాయి

స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్ ) ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్ , ఆన్ లైన్ గేమ్ ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ల చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైనా గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్ లైన్ రమ్మీ.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆన్ లైన్ బెట్టింగులపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లోకి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ–ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ ఎస్ నాయకుడు ముద్దాయి.

మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంత మాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు. మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# చింతకుంట చెరువు కబ్జాకు రంగం సిద్ధం!

జగిత్యాల ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): వందలాది ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన చింత కుంట చెరువు క్రమేణా కబ్జా కోరల్లో చిక్కి చిన్నదై పోగా మరో దఫాగా చెరువులో మట్టిని నింపుతూ కబ్జాకు రంగం సిద్ధం చేస్తున్న సంఘటన ఇది. జగిత్యాల నిజామాబాదు రోడ్డులో ఉన్న చింతకుంట చెరువుకు చారిత్రక ప్రాధాన్యత ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చేరువును గత ప్రభుత్వం అభివృద్ధి చెరువు కట్ట ఎత్తు పెంచి సుందరికరించి అభివృద్ధి చేసింది. ఇలా ఓ వైపు అభివృద్ధి ఛాయలు కనిపిస్తుండగా పక్కనే ఇదే చెరువులో మట్టి నింపుతూ కబ్జాకు కుట్ర చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికే ఎన్నో ఎకరాల చెరువు అన్యాక్రాంతం అయిందని ఉన్న చెరువును కాపాడేందుకు మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించాలని స్థానికులు అంటున్నారు. హైదరాబాద్‌లో కబ్జాకు గురైన చెరువుల విస్తీర్ణం పెంచేందుకు హైడ్రా రంగంలోకి దిగిందని స్థానికులు అంటున్నారు. చెరువు కట్టకు కింది వైపునే రోడ్డును ఆనుకొని ఈ



కబ్జా కోణం మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇక ఆ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ కూడా ఈ చెరువును పూడుస్తున్న సంఘటనపై స్పందించక పోవడం వెనుక రానున్న మున్సిపల్ ఎన్నికలేమోనని స్థానికులు అంటున్నారు. ఎన్నో విధాలుగా ప్రజల మేలు కోరే చెరువుల ఆక్రమణలను నిరోధించాల్సిన అవసరం జిల్లా అధికారులపై ఉందని ప్రజలు అంటున్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26 (మన బలగం): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మిక తనిఖీని చేశారు. తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల విద్యాసంస్థలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లాలో 35 పరీక్షా కేంద్రాలలో 6767 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. బుధవారం నిర్వహించిన పరీక్షకు 6753 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా విద్యాధికారి ఇల్లంత కుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట, గాలిపెల్లి మరియు కేరళ మోడల్ హై స్కూల్ ఇల్లంతకుంట,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగళ్ళపల్లి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. నాలుగో రోజు పరీక్ష సజావుగా సాగిందని జిల్లా విద్యాధికారి సీహెచ్ వీఎస్ జనార్దన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.